# యునెస్కో ఛైర్స్‌లో అమృత విశ్వవిద్యాలయం

## ప్యారిస్‌లో ప్రకటించిన అమృతానందమయి

**కోయంబత్తూరు, న్యూస్‌టుడే:** యునెస్కో ఆధ్వర్యంలో మహిళ మానసికాభివృద్ధికి ఏర్పాటు చేసిన 'ఛైర్స్'లో ప్రపంచవ్యాప్తంగా 128 దేశాల్లో 700కి పైగా విశ్వవిద్యాలయాలు పాలుపంచుకుంటున్నాయి. ఈ పథకంలో కోయంబత్తూరులోని అమృతా విశ్వవిద్యాలయం చేరింది. ఈ విషయాన్ని మాతా అమృతానందమయి బుధవారం ప్రకటించారు. ఫ్రాన్స్ దేశంలోని ప్యారిస్‌లో బుధవారం ఆమె ఆధ్యాత్మిక ప్రవచనమిచ్చారు. ఇందులో 8,000 మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోనే యునెస్కో ఛైర్స్‌లో చేరే కార్యక్రమం ఏర్పాటు చేశారు. యునెస్కో భారత దౌత్యాధికారి రుచిర కాంబోజ్, యునెస్కో మహోన్నత పాఠశాల విద్యాధికారి డాక్టర్ పీటర్ వెల్స్, అమృతా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.వెంకటరంగన్ తదితరులు పాల్గొన్నారు. 'ఛైర్స్' పథకంలో చేరుతున్న ఒప్పంద పత్రాలను మాతా అమృతానందమయి డాక్టర్ పీటర్ వెల్స్‌కు అందజేశారు.



ఒప్పంద పత్రాలను డాక్టర్ పీటర్ వెల్స్‌కు అందజేస్తున్న అమృతానందమయి

Eenadu ( Page No : 08) November 04, 2016